# CONSOLIDATED COVERAGE REPORT
## State of Working India - 2021

Andhra Prabha

Date: 11 May 2021

# కరోనా పంజాతో.. పెరిగిన పేదలు!

## తొలి వేవ్‌తో భారీగా బీపీఎల్ బాధితులు

- 23 కోట్లకు చేరిన ప్రజలు
- ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం
- గ్రామీణ ప్రాంతాల్లో 15%
- పట్టణ ప్రాంతాల్లో20%
- ఉపాధి కోల్పోయిన మహిళలు
- పురుషుల కంటే ఎక్కువ..
- రూ.8లక్షల కోట్ల తక్షణ సాయం అవసరం
- అజీం ప్రేమ్‌జీ వర్సిటీ అధ్యయనం వెల్లడి



**న్యూఢిల్లీ :** భారత్‌లో కరోనా రెండో వేవ్ కొనసాగుతోం ది. తొలి వేవ్ గాయాలు మానకముందే.. రెండో వేవ్ ముంచుకొచ్చి.. అందరినీ కన్నీరు పెట్టిస్తోంది. తొలి వేవ్‌లో సుమారు 23 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు దిగువకు తీసుకొచ్చింది. అజీం ప్రేమ్‌జీ యూనివర్సిటీ నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాలు వెలుగులోకొచ్చాయి. 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా రిపోర్టు 2021' ప్రకారం.. కరోనా ఏడాది కాలంలో.. గ్రామీణ ప్రాంతాల్లో 15 శాతం మంది, పట్టణ ప్రాంతాల్లో 20 శాతం మంది.. బీపీఎల్ (దారిద్ర్య రేఖకు దిగువ)కు వచ్చేశారు. తక్కువ ఆదాయం ప్రాతిపదికన ఈ లెక్క వేయడం జరిగింది. జాతీయ కనీస వేతనానికి దిగువన ఉన్న వ్యక్తుల సంఖ్య కరోనా మహమ్మారి సమయంలో.. 23 కోట్ల మందికి పెరిగారు. అనూప్ సత్పతి కమిటీ సిఫార్సు మేరకు.. కనీసం రోజుకు రూ.375 కూడా సంపాదించని వారందరూ.. బీపీఎల్ కింద ఉన్న పరిగణించారు. క రోనా మహమ్మారి విజృంభించకపోయి ఉంటే.. 2019- 2020 కాలం లో.. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం 5 శాతం, పట్టణ ప్రాంతాల్లో 1.5 శాతం తగ్గుముఖం పట్టే ది. సుమారు 5 కోట్ల మంది దారిద్ర్య రేఖకు పైకి వచ్చే వారని అజీం ప్రేమ్‌జీ యూనివర్సిటీ అంచనా వేసింది.

### 20% కుటుంబాలపై ప్రభావం

అధికారిక వేతన కార్మికుల్లో సగం మంది.. అనధికారిక పనిలోకి మారినట్టు అజీం ప్రేమ్‌జీ యూనివర్సిటీ అధ్యయనంలో స్పష్ట మైంది. అధికారిక వేతన కార్మికుల్లో.. స్వయం ఉపాధి (30 శాతం), సాధారణ వేతనం (10 శాతం), లేదా అనధికారిక వేతనం (9 శాతం) కార్మికులుగా ఉన్న వీరు.. 2019 నుంచి 2020 చివరి వరకు.. అనధికారిక పనిలోకి మారిపోయినట్టు అధ్యయనంలో తేలింది. వారి ఆదాయంలో భారీ క్షీణత నమోదైంది. ఏప్రిల్, మేలో 20 శాతం కుటుంబాలు.. తమ కనీస ఆదాయాన్ని కోల్పోయాయి. ఇక ధనిక కుటుంబాలు.. మహమ్మారికి ముందుకు ఆదాయంతో పోలిస్తే.. నాలుగింట ఒకవంతు కంటే తక్కువ.. నష్టాలను చవిచూశాయని నివేదిక ద్వారా స్పష్టమైంది. దాదాపు దేశ వ్యాప్తంగా ప్రస్తుతం ఆర్థిక కార్యకలాపాలు స్తంభించిపోయాయి. ఈ పరిస్థితుల్లో.. పేద ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం కేంద్రానికి ఎంతైనా ఉందని నివేదిక అభిప్రాయపడింది.

### పలు సూచనలు చేసిన వర్సిటీ

తాము తీసుకొచ్చిన రూ.8లక్షల ఆర్థిక సాయం.. అనేది.. దేశ జీడీపీ వృద్ధి రేటును 4.5 శాతం పెంచుతాయని అధ్యయన బృందం తెలిపింది. అంతర్జాతీయంగా ఇతర దేశాలు చేసిన వాటితో పోల్చదగినది కాదని తాము భావిస్తున్నట్టు వివరించింది. కానీ ఈ పరిస్థితుల్లో.. పేదలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని

### స్తంభించిన కార్యకలాపాలు

గతేడాది పంజా విసిరిన కరోనా మహమ్మారి కారణంగా.. పురుషుల కంటే ఎక్కువ.. మహిళలు ఉపాధి అవకాశాలు కోల్పోయారు. అధికారిక జీతంతో కూడిన శ్రామిక శక్తిలో సగం మంది.. అనధికారిక పనిలోకి ఎలా వెళ్లిపోయారు..? లాక్‌డౌన్ కాలంలో పేద కుటుంబాలు అధిక ఆదాయ నష్టాలను ఎలా ఎదుర్కొన్నారు..? అనేది మరింత స్పష్టంగా తెలియ జేసింది. లాక్‌డౌన్ కారణంగా ఆర్థిక కార్యకలాపాలు స్తంభించిపోయాయి. దీంతో చాలా మంది ఆదాయం పొందడం కోల్పోయారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర ప్రభుత్వాలు లాక్‌డౌన్ విధిస్తే.. మరింత ఆదాయం కోల్పోయి..

దారిద్ర్య రేఖకు దిగువన మరికొంత మంది వచ్చే అవకాశం ఉందని అధ్యయనంలో తేలింది. కరోనా ఫలితంగా, ఆర్థికంగా ప్రభావిత మైన వర్గాలను ఆదుక ునేందుకు, కేంద్రం రూ.8ల క్షల కోట్లు విలువ చేసే ప్యాకేజీని రూపొందించాల్సిన అవసరం ఉందని అజీం ప్రేమ్‌జీ యూనివర్సిటీ అభిప్రాయప డింది. కన్స్యూమర్ పిరమిడ్స్ హౌస్‌హోల్డ్ సర్వే, అజీం ప్రేమ్‌జీ ఫౌండేషన్‌తో పాటు ఇతర సామా జిక సంస్థల ఇన్‌పుట్ ఆధారంగా తుది నివేదికను రూపొందించడం జరిగింది.

అజీం ప్రేమ్‌జీ యూనివర్సిటీ ఎకనామిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ అమిత్ బోస్లే అభిప్రాయపడ్డారు. నివేదిక ప్రకారం.. జన్ ధన్ యోజన కంటే.. ప్రజా పంపిణీ వ్యవస్థ విస్తృతంగా ఉందని వివరించారు. కేంద్రం ఇప్పటికే ప్రకటించిన ఉచిత రేషన్.. మరికొన్ని నెలలు పొడగించాల్సిన అవసరం ఉంది. కర్నాటక, రాజస్థాన్‌లో చూసుకుంటే.. జన్ ధన్ అకౌంట్ కలిగిన మహిళల్లో 60 శాతం మంది, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ లావాదేవీలు జరిపారు. 30 శాతం మంది ఎలాంటి నగదు సాయం పొందలేదు.. అలా అని ట్రాన్స్‌ఫర్ క ూడా చేయలేదు. 10 శాతం మందికి మాత్రం జన్ ధన్ అకౌంట్ స్థితి ఏంటో కూడా తెలియదు. మూడు నెలల పాటు రూ.5000 నగదు బదిలీని అధ్యయన బృందం సిఫార్సు చేసింది. ఉపాధి హామీ పథకం కింద 150 రోజుల పనిదినాలు కల్పించాలి. కనీస కూలిని సవరిం చాల్సిన అవసరం ఉందని తెలిపింది. దీని కోసం బడ్జెట్‌లో కనీసం రూ.1.75 లక్షల కోట్లు కేటాయించాలి.

